530078701

# ప్రబోధ 18

సకలవిద్యలు నేర్చి సభ జయించగ వచ్చు
వీరుడై రణమందు పోరవచ్చు
రాజరాజై పుట్టి రాజ్యమేలగ వచ్చు
హేమగోదానముల్ యీయవచ్చు
గగనమందున చుక్కలు లెక్కగానవచ్చు
జీవరాసుల పేర్లు చెప్పవచ్చు
కాని దేహేంద్రియములరికట్టి మనసు నిల్పి
అంతర్ముఖము చేసి అనవరతము
నిశ్చల సమాన చిత్తులై నిలువలేరు.
మనసు నిగ్రహించె మంచికి మార్గంబు
మనసు నిగ్రహించె మహనీ శక్తి
నిగ్రహం ప్రశక్తి నీరధి ముత్యంబు
మరువబోకు ఒట్టి మంచిమాట

దివ్యాత్మస్వరూపులైన విద్యార్థినులారా! విద్యాబోధకులారా! విద్యాభిమానులారా!

జీవితము చాలా విలువైనది. పవిత్రమైనది. జీవింపతగినది. జీవితములో యిలాంటి సదవకాశములు చాలా తక్కువ. మానవుడు తన జీవితములో ఆశించిన ఆశయాలను నెరవేర్చుకొనే నిమిత్తమై యనేకవిధములైన బాధలుపడుతుంటాడు. ఒక్క ఆశయములో తృప్తి పొందే స్వభావము కాదు మానవునిది. అనేక ఆశలను నెరవేర్చుకొని ఆ దర్శాన్ని నిరూపించి దేశములకు సేవలు సలపాలని ఆశిస్తుంటాడు. ప్రాచీనకాలము మొదలుకొని నేటివరకు మంగళకార్యములకు, పవిత్రమైన శుభకార్యములకు దీపమును వెలిగించటము, దీపారాధన గావించటము, దీపమును నమస్కరించటము భారతీయులయొక్క ప్రాచీన సాంప్రదాయము. ఈ దీపమునందు ఒక విశిష్టమైన శక్తి వున్నది. దీనికున్న శక్తి ప్రపంచములో యే యితర పదార్థమునకు లేదనియే చెప్పవచ్చు. చీకటిని దూరము చేసి ప్రకాశమును అందించే స్వభావము యీ దీపమునందున్నది. కనుకనే భారతీయులు దీపమును వెలిగించటము, నమస్కరించటము, ఆరాధన చేయటము యిలాంటి ఆచారములు మూఢమైనవి కావనే సత్యాన్ని గుర్తించి వర్తించాలి. ఇందులో యనేక అంతరార్థములుంటున్నాయి. ఈనాటి మానవులు పవిత్రమైన అంతరార్థమును గుర్తించుకొనలేక అంతరార్థము

నకు యనేకవిధములైన నానార్థములు కల్పించి అనర్థములు మాత్రమే స్వీకరించి యదార్థమును విస్మరిస్తున్నారు. దీనియొక్క అంతరార్థమును బాలికలైన మీరు గుర్తించటం అత్యవసరం.

దీపము చీకటిని దూరము గావించుటయే కాకుండా జ్వాలలు ఊర్ధ్వముగా ప్రయాణించేస్తాయి. దీపమును యెక్కడ పెట్టినా జ్వాలలు ఊర్ధ్వముగానే ప్రయాణము చేస్తాయి. ఊర్ధ్వముగా పోవటం జ్ఞానమనియు, దైవత్వమునకు ప్రయాణము చేసే దివ్యత్వమనియు దీనియొక్క అంతరార్థమును ప్రబోధిస్తూ వచ్చారు. ఊర్ధ్వగతి అనగా ఉన్నతస్థానమునకు ప్రయాణము సలిపే మార్గము. అధోగతి పాపమునకు బయలుదేరెదని, అజ్ఞానమునకు మూలకారణమని దీనికి మరొక అర్థము. ఈ దీపమునందున్న రెండు విశిష్ట గుణములను మనము చక్కగా గుర్తించినప్పుడే దీనియొక్క విశిష్టతను కూడా మనము అర్థము చేసుకోటానికి అవకాశం వుంటుంది. ఇంతేకాక దీపము వెలిగించవలెనన్న ప్రమిద, నూని, వత్తి, అగ్గిపెట్టె యీ నాలుగు పదార్థములుంటుండాలి. దీపము బాహ్యచీకటిని మాత్రము దూరము చేయుచున్నది కాని అంతర్ చీకటిని దూరం గావించుటకు వీలు కాదు. అంతర్జ్యోతిని వెల్గించుటకు నాల్గు పరికరములు అత్యవసరము. వైరాగ్యమే ప్రమిద. భక్తియే తైలము. ఇంద్రియనిగ్రహమే ప్రధానమైన వత్తి. తత్వజ్ఞానమే అగ్గిపెట్టె. ఈ నాలుగు పదార్థములు లేకుండిన దీపము వెలగలేదు. ప్రమిద లేకపోయినా, నూనె లేకపోయినా వెలిగించుటకు వీలు కాదు. వత్తి లేకపోయిన అసలే వీలు లేదు. అగ్గిపెట్టె లేకపోతే మూడు వుండి కూడా నిరుపయోగమైపోతాయి. అవినాభావసంబంధము అన్యోన్యాశ్రయము లీ యీ నాలుగు. ఒకదానికొకటి మనం ఆధారం చేసుకున్నప్పుడే మనయందు యీ ఆత్మజ్యోతి ప్రకాశిస్తుంది. తనయందున్న దివ్యత్వాన్ని తాను గుర్తించుకొనలేక జగత్తునందున్న సమస్తాన్ని గుర్తించ ప్రయత్నం చేస్తున్నాడు. ఇది యేమూర్ఖత్వం.

త్రుప్పు పట్టిన చోదాని దులప వచ్చు
విత్తు నుండి పొట్టును వేరు చేయగవచ్చు.
కోరి అజ్ఞానమును తరుమగొట్టవచ్చు.
కాని మూర్ఖుని సంధింపనలవి కాదు.

ఈ మూర్ఖత్వమును యే విధముగా దూరము చేయుటకు వీలు కాదు. మనయందు అనాదికాలమునుండి మూర్ఖత్వము కరడుగట్టుకొని వుంటున్నది. ఏ విషయమునందైనా స్వార్థము, స్వప్రయోజనము. ఈ రెండు లేకుండా మానవుడు ఒక్క అడుగైనా ముందుకు వేయలేడు. ఏ పని చేసినా, ఏది తలంచినా ఏమి చూచినా, ఏమి చెప్పినా, ఏమి విన్నా దీని వెనుక స్వార్థము కదులుతూనే వుంటున్నది. ఈ స్వార్థమే, స్వప్రయోజనమే జీవితముయొక్క లక్ష్యమా? కాదు. కాదు. పరార్థము, పవిత్రము యీ రెండింటియొక్క యదార్థమే మానవునియొక్క జీవితము అని గుర్తించాలి. బాహ్యమైన చీకటిని పోగొట్టే యీ దీపము, అజ్ఞానమును దూరం చేసే యీ దీపము అంతర్ తత్వాన్ని యే మాత్రము విచారించలేక పోతున్నది.

530078703.

హనుమంతుడు లంకను వెళ్ళి రావణునిపైనున్న క్రోధము చేత అగ్నిపెట్టాడు లంకకు. లంకంతా భస్మమై కాలిపోతున్నది. అలాంటి అర్ధరాత్రి సమయమునందు లంకాపట్టణము పట్టపగలుగా కనిపిస్తుంది హనుమంతునికి. లంకంతయు పట్టపగలుగా వుండినప్పటికి రావణుని యొక్క హృదయము మాత్రము చిమ్మచీకటి క్రమ్ముకొని వున్నది. కారణమేమిటి? అంతర్ చీకటి. కామ,క్రోధముల చే నిండిన హృదయము. ఇక్కడ యెన్ని దీపములు వెలిగించినను వెలుగురాని ప్రదేశము. కనుక రావణునియందున్న దుర్గుణములను, దురాలోచనలను, దుశ్చింతలను దూరము చేయాలంటే జ్ఞానజ్యోతిని వెలిగించాలి. రావణుడు సామాన్యుడు కాడు. అతనికి పది తలలు. ఏమిటీ విచిత్రమని మీరనుకోవచ్చును. కామక్రోధలోభ మద మాత్సర్యములు ఆరు, అంతరింద్రియములైన మనసు,బుద్ధి, చిత్తము, అంతఃకరణ నాలుగు చేరితే పదితలలు. కాబట్టి యీ పదితలలతో కూడిన ప్రతిమానవుడు రావణుడు అని చెప్పవచ్చును. ప్రతి మానవుని యందు యీ పదిగుణములు నిండివుంటున్నవి. అంతియే కాదు. రావణుడు బ్రహ్మమానస పుత్రుడు. కుబేరుడు అతనికి అన్న. మహాబలవంతుడైన కుంభకర్ణుడు అతనికి సోదరుడు. ఇంద్రుని జయించిన ఇంద్రజిత్తు అతని కుమారుడు. ఇలాంటి గొప్ప బలవంతుల సంబంధముతో, పదితలలతో, యిరువది చేతులతో వుండినవాడు, అనేక శక్తిసామర్థ్యములు కలిగినవాడు, తపశ్శక్తి సంపన్నుడు అయినప్పటికి తనయందు రాగద్వేషములనే దుర్గుణములు వుండటంచేత తాను పతనమై పోటమే కాకుండా రాజ్యాన్ని కూడా పతనము గావించుకున్నాడు.

మానవునికి నవగ్రహములే ప్రధాన గ్రహములుగా భావించరాదు. రాగద్వేషములనే రెండు గ్రహములకు గురికావటంచేత మానవత్వం దినదినానికి నైతికముగా దిగజారిపోతున్నది. మానవత్వాన్ని మనము పవిత్రముగా వుపయోగపెట్టాలనుకున్నప్పుడు మానవత్వంలో వుండిన దివ్యగుణాలను విచారించాలి. నిత్యసత్యమై ప్రకాశించుచున్న ప్రాచీన సాంప్రదాయములను కాలానుగుణ్యముగా నేటికి సమన్వయము గావించి సంరక్షించుకోటమే నేటి విద్యయొక్క విధానము. అయితే ప్రాచీన సాంప్రదాయములైన సత్యధర్మములను మనము విస్మరించి అసత్యము, అన్యాయము, అక్రమములే విశ్వసించి మన జీవితము దానికే అంకితము గావిస్తూ వున్నాము. ఇదే పశుత్వముతో కూడిన మానవత్వము. ఈ మానవత్వంలో వున్న దివ్యత్వాన్ని మనము వెలిగించుకోవాలి కాని మానవత్వంలో వున్న పశుత్వాన్నిగాని, దానవత్వాన్నిగాని పెంచుకోరాదు. మానవుడు కేవలం ఒక్క స్వరూపుడు కాడు. మానవదైవత్వం, మానవదానవత్వం, మానవ రాక్షసత్వం, మానవపశుత్వం, మానవ మానవత్వం ఇటువిధములైన గుణములతో కూడినది యీ మానవత్వం. ఇవే పంచేంద్రియములు, పంచజ్ఞానములు, పంచకోశములు, పంచభూతములు. వీనికి యే పేర్లైనా మనం పెట్టుకోవచ్చు. అయితే మానవుని యందు యీవిధమైన వాసనలు కూడి వుండటంచేతనే తన తత్వాన్ని తాను గుర్తించుకోలేక పోతున్నాడు.

530078704.

అనగా తానెవరు? తాను తానై వుండి కూడ యేదో రూపనామములను ఆధారము చేసుకొని బ్రతకటానికి ప్రయత్నిస్తున్నాడు. నేను బాలుడు. నేను బాలిక. నేను వృద్ధుడను. నేను వృద్ధురాలను. ఈ విధమైన భావములు, భేదములు దేహమునకు సంబంధించినవేగాని ఆత్మకు సంబంధించినవి కావుకదా! నేను బ్రాహ్మణుడను, నేను శూద్రుడను అని ఉపాధి ఆధారంగా వ్యవహరిస్తున్నాడేగానీ ఆత్మసంబంధంతో యేమాత్రము యోచించటంలేదు. ఇవన్నీ దేహమునకు సంబంధించినవే.

దేహము పాంచభౌతికము దేహము కూలక తప్పదెప్పుడున్
దేహి నిరామయుండు గణుతింపగ దేహికి చావుపుట్టుకల్
మోహనిబంధ బంధనల ముద్రలు లేవు నిజంబు చూడ యీ
దేహియె దేవదేవుడు మదిన్ గణుతింపగ ఆత్మరూపుడౌ.

ఈ దేహమందున్న ఆత్మతత్వాన్ని మనం విస్మరించటంచేత దేహతత్వమునే మన ప్రధాన లక్ష్యములో పెట్టుకొని జీవించటానికి పూనుకుంటున్నాము. ఇది విద్య యొక్క లక్ష్యము కాదు. విశిష్టత కాదు.

విద్య అనగా జీవిత నిమిత్తమే గాని జీవించే నిమిత్తం కాదని విద్యార్థినులు గుర్తించాలి. ఇంద్రియ నిగ్రహము విద్యార్థులకు అత్యవసరము. What is the essence of Education అనే ప్రశ్న మనలో మనం వేసుకున్నప్పుడు The essence of education is concentration of mind, not collection of facts. జగత్తులో జరిగే విషయాలు మనము క్రోడీకరింప చేసుకుంటున్నామే గాని మననుండి యేమి బయలుదేరుతుంది మనలోపల యేమి వుంటున్నది అనే విషయాన్ని యేమాత్రము విచారణ చేయటంలేదు. ప్రపంచములో యే దేశములో యేయే వార్తలు వస్తున్నాయి అని వార్తాపత్రికలు మాత్రమే మనము చదువుతున్నాము. మననుండి వచ్చే వార్త యేమిటి అని తన సువార్తను తాను గుర్తించుకోలేకపోతున్నాడు. అనర్థములు కల్పించే వార్తలు మాత్రమే మన లక్ష్యముగా భావిస్తున్నాము. ఇవన్నీ తాత్కాలికము. క్షణభంగురము. క్షణికమైనవి. ఈనాడొక news paper చదివినాము మాపటికది waste paper అయిపోతుంది. రేపటి దినం అదే పేపరు యెవరు చదవరు. తిరిగి క్రొత్త పేపరు చదవటానికి ప్రయత్నిస్తాము. అదేరీతిగా ఒకతూరి మనం మానవులుగా జన్మించాము. ఈ జన్మలోనే తిరిగి మానవత్వం కావాలని మనం ఆశించటం. చదివిన పేపరునే చదివినట్లుగావుంటుంది. ఇది waste paper. మన taste అదికాకూడదు. మున్ముందు జరుగబోయే భవిష్యత్తును యోచించుకోవాలి.

విద్యార్థినులారా! ఈనాడు జగత్తులో వ్యాపించిన అల్లకల్లోలములకుగానీ, అశాంతికిగానీ, అక్రమాలకుగానీ, అధర్మానికిగానీ, అసత్యానికిగానీ మూలకారణమేమిటని మీరు విచారించాలి. వృద్ధులైనవారు తమ యొక్క గతాన్ని గూర్చి విచారిస్తూవుంటున్నారు. మా బాల్యములో యిట్లావుండేది. మా వయస్సులో యిట్లావుండేది. మా education టైములో యిట్లావుండేది.

530078705

మా marriage టైమ్‌లో ఇట్లా వుండేది. ఆ నాడే మంచికాలము. ఆనాడే పవిత్రమైన దివ్యమైన సత్యమైన కాలము అని వారు గతమును గురించి చింతిస్తూ ఆనందిస్తూ వుంటారు. ఈ నాటి యువకులు చూస్తామా భవిష్యత్తును గురించి plan వేస్తూ వుంటారు. నా చదువు ముగించిన తరువాత, నాకు పెండ్లి జరిగిన తరువాత నేను foreign tour చేసిన తరువాత, ఉద్యోగములో చేరిన తరువాత అని యింకా యెన్నెన్నో వూహాగానాలు చేస్తూ వుంటారు. ఈ నాటి యువకులంతా భవిష్యత్తును గురించి, వృద్ధులంతా గతాన్ని గురించి ఆలోచిస్తూ యిద్దరు చేరి వర్తమానాన్ని మరచిపోతున్నారు. ఈ వర్తమానాన్ని మరచటమే జగత్తులో నేటి అలజడులకంతా మూలకారణము. ఇది Present. Not ordinary present. This is omnipresent. ఇది త్రికాల బాధ్యము. గడచిపోయిన దాని result కూడ వర్తమానములో వుంటున్నది. రాబోయే భవిష్యత్తు కూడ వర్తమానంపై ఆధారపడి వున్నది. మనం తిన్నదే నేడు త్రేపుతున్నాము. ఇప్పుడు తిన్నదే రేపు త్రేపుతాము. కాబట్టి రాబోయేదిగాని, గడచిపోయినదిగాని వర్తమానములో వుంటున్నది. వర్తమానములో నీవు బాగుంటే భవిష్యత్తులో నీ జీవితము దివ్యమైనది సవ్యమైనదిగా వుంటున్నది. కనుక నీవు వర్తమానంలో నీ కర్తవ్యాన్ని నీవు నిర్వర్తించుకునే కంకణాన్ని ధరించాలి. వర్తమానంలో తప్పులు చేసినామంటే యిదే భవిష్యత్తుకు రాజబాటగా వస్తుంది. కనుక చేసే సమయములో హృదయపూర్వకముగా ఆ పని చెయ్యాలి. Duty is God. Work is worship. ఈ రెండింటి యందే మన యొక్క జీవితము, విధులను అంకితము గావించుకోవాలి. ఎప్పుడో రాబోయేది మనము యోచిస్తున్నామంటే రాబోయేది యేమి security. రేపు రేపు అంటే రేపటి వరకు మనము వుంటామనేది సత్యమా? నిన్న గడచిపోయింది. ఎన్ని కోట్లు యిచ్చినా అది తిరిగి వెనుకకు రాదు. కాబట్టి past is past. Forget the past. Don't brood over the future. Live in the present. Be happy. వర్తమానంలో సంతోషంగా వుంటుండి నీ కర్తవ్యాన్ని నీవు నిర్వర్తించుకొనే కంకణాన్ని ధరించాలి.

కన్న తల్లిదండ్రులకుగాని, పోషించిన వృద్ధులకుగాని, బోధించిన గురువులకుగాని చేపట్టిన వారికిగాని తగిన కృతజ్ఞత అందించాలి. ఇదే మానవత్వంలోని ప్రధానలక్షణము. ఈ నాడు కృతజ్ఞత కౄరత్వంగా మారిపోయింది. మంచి చేసినవారికే చెడ్డ చేస్తున్నారు. ఉపకారం చేసినవారికే అపకారం తలపెడుతున్నారు. ఇది మానవత్వం కాదు. అపకారం చేసిన వారికైనా మనం వుపకారం చేయటానికి ప్రయత్నించాలిగాని ఉపకారికి అపకారము చేయటం యెంత తప్పు.

అపకారికి నుపకారము
నెపమెన్నక చేయువాడు నేర్పరి సుమతీ.

అన్నారు. కనుక అపకారం చేసిన వారికి వుపకారం చేసే దివ్యత్వంలో వుంటుండాలి. సంకుచిత భావాలతో సంకుచిత మార్గం మనము అవలంబించరాదు. మనం యెవరు? భారతీయులు. అందరూ భారతీయులే. అందరు ఒక తండ్రి బిడ్డలే. మానవత్వం యొక్క యేకత్వాన్ని మనం

530078706

గుర్తించాలి. ఇదే brotherhood of man, fatherhood of God. ఈ కులము, మతము అనే సంకుచిత భావాలంతా మనము అభివృద్ధిగా పెంచుకోటం చేతనే మనం మానవత్వంనుండి పశుత్వంకంటే హీనస్థితికి దిగజారిపోతున్నాము. నిజంగా మతములు, కులములు కేవలము మనం కల్పించుకున్నవి. మానవ కులం ఒక్కటే. There is only one caste. The caste of humanity. There is only one language the language of the heart. There is only one religion the religion of love. ఈ మూడింటితోనే మనం పోవాలి. నేను ఫలాని మతము హిందూవును, ముస్లిమును ఇవన్నీ అనుకోటం మతంయొక్క తత్వం తెలియని మూర్ఖుడనే చెప్ప వచ్చు.

మతములన్నికూడి మంచినే బోధించె
తెలిసిమెలగ వలెను తెలివితోడ
మతులు మంచివైన మతమేది చెడ్డది.
వినుడు భారతీయ వీరసుతుడ.

మతులు మంచివిగా వుంటే మతమేమి చేస్తుంది. మనము మతులు చెడగొట్టుకుంటున్నాము. మతి చెడినవానికి mental hospital లో ప్రవేశం వుంటుంది కాని ప్రపంచములో ప్రవేశము లేదు. సంకుచిత భావాలు, ప్రాంతీయ దురభిమానాలు మనలో యే మాత్రం వుండకూడదు. అందరూ ఒక్కటే మనం భారతీయులం. దేశము యొక్క విశిష్టతను, దేశము యొక్క గౌరవమర్యాదలను కాపాడుకోలేనట్టి ఈ చదువులు యెందుకు. చదువులో వున్న సారాన్ని గుర్తించాలి. చదువు అంటే కేవలము గ్రంథ పరిచయము కాదు. ఈ గ్రంథ పరిచయము యొక్క energy నేడు. రేపు, మరునాడు allergy. గ్రంథ పరిచయములో వచ్చేదేమి లేదు. హృదయంలో పవిత్రమైన ఆదర్శాన్ని పెంచుకోవాలి. అది నిజమైన విద్య. విద్య అంటే తలభారమైన డిగ్రీలు తీసుకొని, ప్రతి ఆఫీసు దగ్గరకు వెళ్ళి నాకు ఉద్యోగం ఉద్యోగం అని బిక్షమడిగే స్థితికి రాకూడదు మన భారతీయులు. తన స్వశక్తిపై తన కాళ్లపై ఆధారపడి జీవితాన్ని పోషించుకునే దివ్యశక్తిని సంపాదించుకోవాలి. దానివల్లనే మానవత్వంలోని దివ్యత్వం అభివృద్ధి అవుతుంది.

విత్తనం మట్టిలో వేసి నీరు పోస్తే మొక్క వస్తుంది కాని టిన్‌లో పెట్టి నీరు పోస్తే కుళ్ళిపోతుంది. కనుక మనం దీనిని యెక్కడ పెట్టి పోషించాలి అనే విషయాన్ని మరు గుర్తించాలి. సత్యమనే మొక్క ఆధ్యాత్మికమనే మట్టిలో పెట్టితే అభివృద్ధిగాంచుతుంది. ప్రతి మానవుని హృదయమందు ఆధ్యాత్మికం అత్యవసరం. ఈ ఆధ్యాత్మికం లేకపోవటం చేతనే ఈనాడు భారతదేశములో నైతిక విలువ దినదినమునకు దిగజారిపోతుంది. తల్లితండ్రి అంటే గౌరవం లేదు. భర్త భార్య అంటే విశ్వాసం లేదు. కొడుకులు, బిడ్డలంటే విశ్వాసం లేదు. ఇలాంటి అవిశ్వాసంతో కూడిన బ్రతుకెందుకు? ఇది బ్రతికే చచ్చిన వానితో సమానమే. మన head, మన blood, మన food parents gift. అనే సత్యాన్ని మనము విశ్వసించాలి. అలాంటి

530078707

parentsకు gratitude యివ్వాలి. ఈనాడు నీ పేరెంట్సును మితిమీరిపోవటంచేత వారిమతులుచెడగొడుతున్నావు. రేపు నీబిడ్డలు నీకావిధముగా చేస్తే నీకు మతియెంత చెడిపోతుందిచెప్పు. ఆసత్యాన్నినీవుగుర్తించాలి. నేను నాతల్లితండ్రులకు ఏబాధపెడితే అదేబాధ నాకు లభిస్తుంది. విత్తనమెట్టిదో మొక్కఅట్టిది. ఎట్టిమొక్కనో అట్టిఫలము. Reaction, Resound, Reflection ఇదితప్పినది కాదు. కనుక భవిష్యత్తులో బాగుపడాలంటే వర్తమానంలో వారినిగౌరవించాలి. వర్తమానంలో మంచిగానడచుకోవాలి. దివ్యమైన, ఆదర్శమైన జీవితము అందించాలి అనేసత్యజ్ఞానాన్ని మనంఅభివృద్ధిపరచుకోవాలి. ఇదేనిజమైనవిద్య.

ఏవో కొన్నికొన్ని subjects మీరు నేర్చుకోవచ్చును. ఉత్తీర్ణులు కావచ్చును. దాంట్లో మీరు specialise చేయవచ్చును. కాని అది లోకంలో పొట్టకూటికోసం. జీవిత ఉద్ధారంకోసము కూడా ఒకటివుండాలి. జీవనోపాధి ఒకటి. జీవితపరమావధి మరొకటి. జీవనోపాధితోనే మన జీవితము అంతం కావటంలేదు. జీవితపరమావధి కూడ వుంటుండాలి. మనము మన energy ని యెన్నో విధములుగా పాడుచేసుకుంటున్నాము. నిజముగా మానవునియందున్న దివ్యశక్తి అతీతమైన శక్తి. ఈ అతీతశక్తిలో bad look, bad hearing, bad talk, bad thoughts, bad deeds ఈ ఐదింటిలో మన energy ని పాడుచేసుకుంటున్నాము. కన్నులతో చూసే సమయంలో యెంతదివ్యశక్తి పోతైపోతున్నది మీరు చక్కగా యోచించుకోవచ్చు. కన్నులులేనివానికి యెంతో దివ్యశక్తివుంటుంది. కారణమేమిటి? ఆకన్నులతో energy ని పాడుచేసుకోలేదు. కనుకనే తెలివితేటలు వారిలో అధికముగావుంటాయి. కన్నులున్నవారు పగటిపూట speed గానడుస్తాడు. రాత్రిపూటంతబ్బిబ్బైపోతాడు. కాని కన్నులులేనివాడు పగలు, రాత్రి సమానంగానే నడుస్తాడు. ఆసమత్వం వానియందు వుంటున్నది. కారణం, ఆ energy ని వాడు waste చేసుకోవటంలేదు. Dumb and deaf వాళ్లలో energy మరింత అధికంగావుంటుంది. ఇంద్రియాలను యెంతవరకు తగ్గించుకుంటూపోతుంటాడో వాని energy తెలివితేటలు అంత అధికంగావుంటాయి. తెలివితేటలువుండి ప్రయోజనం యేమిటి. వాటిని సద్వినియోగపరచుకుంటూరావాలి. ఈనాటి విద్యార్థులకు, విద్యార్థినులకు కావలసినంత తెలివితేటలు. Knowledge మితిమీరిపోయి అహంకారముతో తన Knowledge ని పాడుచేసుకుంటున్నాడు. Knowledge వుండగానే సరిపోలేదు. జీవితంలో balance రావాలి. జీవితమంతా balance మీద ఆధారపడి వుంది. Knowledge ని skill చేసినప్పుడు balance correct గావుంటుంది. కాని మన Knowledge ని అహంకారంచేత kill చేస్తున్నాము balance తప్పిపోతూవుంది. Balance తప్పిపోయేటప్పటికి అస్తవ్యస్తంగా ప్రవర్తిస్తున్నాడు. కనుక మానవత్వంలో ఒక్కక్షణమైనా యేకాగ్రతలేకుండాపోవటానికి కారణం యేమిటి? Knowledg ని సక్రమమైనమార్గంలోపెట్టక వక్రమార్గంలో ప్రవేశపెట్టటమే. ఇదంతా artificial గావుంటుంది. దీనితో ప్రయోజనం

లేదు. Art is outside, heart is inside. Art should come from the heart. Art అంతా heart నుండి వస్తూవుంది. Heart ను మరచిపోతున్నారు. Art ను attract చేస్తున్నారు. ఇదేయీ నాటి ఆధునిక విద్యార్థుల విషయము. మొన్న ప్రశాంతినిలయంలో పిల్లలకు చెప్పాను. ఈనాడు ఆధునిక విద్యార్థులు Giraffe మాదిరి తయారౌతున్నారు. Giraffe కి చాలా పొడవైన మెడ. తల ఒకచోట heart ఒకచోట వుంటుంది. కాబట్టి విద్యార్థులకు కూడా విచారణ ఒకచోట, హృదయం మరొకచోట. Giraffe యొక్క స్వరూపమిది. యోచించేది ఒకటి. చేసేది మరొకటి. ఈ విధంగా వుండటంచేత మానవత్వం కొంతవరకు క్షీణించిపోతున్నది. మనస్యేకం, వచస్యేకం, కర్మణ్యేకం మహాత్మానాం ఈ మూడింటి యొక్క యేకత్వమునే the proper study of mankind is man అన్నారు. అప్పుడే వాడు మానవుడౌతాడు. మనస్సులో ఒకటి చింతించటము, నోటిలో మరొకటి చెప్పటము, చేతిలో యింకొకటి చేయటము అయితే వాడు మానవుడు కాదు. దానవునికంటె హీనుడౌతాడు. చదువులలో సారాన్ని చక్కగా గుర్తించాలి. చదువులు కేవలం జీవిత పరమావధి కోసమే కాదు. జీవనోపాధి కూడా వుండాలి. జీవనోపాధి మాత్రమే కాదు. జీవిత పరమావధి కూడా వుంటుండాలి. రెండింటి యొక్క balance. పక్షికి రెండు రెక్కలు యెంత ప్రధానమో, మనిషికి రెండు కాళ్లు యెంత ఆధారమో, బండికి రెండు చక్రాలు యెంత ఆధారమో, మానవునికి ఇహము, పరము రెండూ వుండాలి. పరమంటే యేమిటి మనకు అర్థం కాదే. అర్థంకాని దాన్ని మనం యెందుకు పట్టుకోవాలి అని మనం వూహించవచ్చును. అర్థంకానిదే మనకు అర్థం చూపిస్తుంది. మీరు జగత్తంతా చూస్తున్నారు. everything, everything అంటుంటారు. నాదృష్టిలో everything is nothing nothing is everything. దీనిని మీరు చక్కగా గుర్తించాలి. ఏది మనకు కనిపించటంలేదో ఏది మనకు వినిపించటంలేదో, ఏది మనకు అర్థం కావటంలేదో అదే మనకు చూపిస్తుంది.

'కనుపించనిదే తినిపించును మనకర్మల ఫలమును' జీవా! ఏది కనిపించటంలేదో అదే మన కర్మన్ని తినిపిస్తుంది. కనుపించనటువంటి దానిని మనం పట్టాలి. కనిపించేది పట్టి ప్రయోజనమేమిటి? చెట్టు వుంది. పెద్దగా పెరిగింది. దండిగా పుష్పాలు పూసాయి. కాయలు కాసాయి. పండ్లంతా వుంటున్నాయి. పండ్లకు నీరు పోస్తే రాలిపోతుంది. పుష్పాలకు నీరు పోస్తే రాలిపోతాయి. కానీ వేర్లకు నీరు పోయాలి. కనుపించని వేరుకు మనం నీరు పోసినప్పుడే కనుపించే ఫల పుష్పాలు పొందటానికి అర్హులమౌతాము. అదే విధంగా ఆధారమైన దానిని మనం విచారణ చేయకుండా ఆధేయాన్ని తీసుకోకూడదు. ఇచ్ఛాశక్తి, జ్ఞానశక్తి, క్రియాశక్తి ఈ మూడింటిని మనం యేకం చేయాలి. కుమ్మరివాడు కుండలు యెట్లా చేయాలి అని తెలుసుకున్నాడు. తెలుసుకున్నంత మాత్రమున అవి కుండలవుతున్నాయా? కాదు. కుండలు చెయ్యాలంటే మట్టిని తీసుకురావాలి. చక్కగా అదుపు చెయ్యాలి, తొక్కాలి, మెత్తబరచాలి. ఈ మాత్రంతోనే కుండలవుతున్నాయా? కావు. అవి చెయ్యాలి. అదే క్రియాశక్తి. కుండలు చెయ్యా

లనే జ్ఞానశక్తి. కుండలు చేయుటం క్రియాశక్తి. ఈ మూడు చేరినప్పుడే కుండ తయారౌతుంది గాని కేవలం యిచ్ఛాశక్తి వున్నంత మాత్రమున కుండరాదు. జ్ఞానశక్తి వున్నంత మాత్రమున కుండరాదు. కనుక ప్రతి మానవునికి ఇచ్ఛాశక్తి, జ్ఞానశక్తి, క్రియాశక్తి యీ మూడు వుండినప్పుడే త్రిమూర్త్యాత్మక స్వరూపంగా మారుతాడు. కాబట్టి మానవుడు త్రిమూర్త్యాత్మక స్వరూపుడు. త్రిమూర్తులనగా బ్రహ్మ విష్ణు మహేశ్వరులు. వీరు ఎక్కడ వున్నారు. ఎవరు చూశారు అని మీరనుకోవచ్చును. వేరే ప్రత్యేకంగా లేరు. సత్వరజో తమో గుణములే యీ త్రిమూర్తి స్వరూపములు. సాత్వికమే విష్ణుస్వరూపము. తామసికమే శివస్వరూపము. సృష్టికర్తయైన బ్రహ్మస్వరూపము రాజసికము. ఈ మూడు గుణములు మనయందే వుంటున్నాయి.

త్రిదళం త్రిగుణాకారం త్రినేత్రంచ త్రియాయుధం
త్రిజన్మపాప సంహారం ఏకబిల్వం శివార్పణం.

అదే మన మానవత్వం.

హృదయమనే క్షేత్రమందు కలదు ఒక్క కల్పతరువు
దాని చుట్టు వనస్పతుల కలపకంప పెరిగియుండు
కలుపు తీసి శుభ్రపరచ కల్పతరువు కానబడును.

మనము కలుపుకంప నంతా పెంచుకుంటున్నాము గాని పంటను పెంచుకోవటం లేదు. మొట్టమొదట మన హృదయంలో లక్ష్యాన్ని విచారణ చేయాలి. చదువు యొక్క సారాంశాన్ని గుర్తించాలి. మన నడక, మన నడత సరిగా వుంటుండాలి. ఇదే నీతి నిజాయితీ అన్నారు. నీతి అనగా చక్కని ప్రవర్తన, చక్కని నడవడిక. నీతి అనేది మనలో లేకపోవటం వల్ల జాతి యొక్క క్షీణించిపోతున్నది. నీతిలేని జాతి కోతి జాతి. నీతిని మనము సంపాదించుకోవాలి. జాతికి నీతియే ప్రధానమైనది. ఆ నీతి చదువు ద్వారా వచ్చేది కాదు. లేక గురువులు బోధించేది కాదు. గ్రంథాలలో చదివేది కాదు. friends gift యిచ్చేది కాదు. Companies supply చేసేది కాదు. Market లో కొనుక్కునేది కాదు. మన హృదయంనుండి ఆవిర్భవించాలి. మన నిత్యజీవితంలో ఆచరణరూపకంగా దానిని అభివృద్ధి పరచుకోవాలి. ఆచరణ కేవలం చదువుల తోనే వస్తుందనుకోటానికి వీలుకాదు. ఈ చదువులలో original knowledge తక్కువ. కేవలం ఒక subject పై మాత్రమే పోతున్నారు.

విద్యార్థినులారా! ఇంకా కొన్ని విషయాలుంటున్నాయి. ఈనాడు Intermediate pass అయిన తక్షణమే Engineering college, Medical college లకు పోతున్నారు. ఏమిటిది. బ్రతుకు కోసం పాటుపడుతున్నారా? లేక జీవితం కోసం పాటుపడుతున్నారా? విచారణ చేస్తే తల్లి తండ్రులు కూడా దీనిని చక్కగా గుర్తించటం లేదు. Intermediate pass అయిన తక్షణమే వాడిం కాలేజి మెడికల్ గా వుంటున్నాడు. వాడిని తీసుకొనిపోయి యేదో narrow mind లో పడవేస్తున్నారు తల్లితండ్రులు. ఈ పిల్లవాడు యింజనీరు కావాలి. డాక్టరు కావాలి దండిగా సంపాదించాలి.

ఏమిటి సంపాదన సుఖసంపాదనా, ధనసంపాదనా? ధనము రావచ్చు, పోవచ్చు. గుణము వచ్చేదిపోయే దికాదు. ధనముపోతే సంపాదించుకోవచ్చు. గుణం పోతే వస్తుందా? రాదు. Intermediate కాగానే పోవటం వల్ల వాడు narrow mind అయిపోతున్నాడు. Mechanical గా అయిపోతున్నాడు general knowledge, common sense వాడికి zero. ఏ మాత్రము ప్రపంచజ్ఞానము తెలియదు. ఆ ఇంజనీరింగ్ లోనే పడిపోతుంటాడు. మెడికల్ కి పోతే పెనుగులు కోయటము, చూడటంతో వాడూ ఒక పీనుగ్గా పోతుంటాడు. ఇక వాడికి general knowledge ఎల్లా వస్తుంది. ఇంతకాకుండా ప్రాపంచికంగా చూచుకోటానికి language చాలా పాడైపోతుంది. English వాడికి యేమి రాదు. కనసం డిగ్రీ అయినా తీసుకున్న తరువాత general knowledge, subjects అన్నింటిలో ఆరితేరాలి. Awareness is life. అన్నింటిని సంపాయించి తరువాత engineering కాని, medical కుగాని పోతే చక్కగా గుర్తించటానికి వీలవుతుంది. అల్లా కాకుండా పోవటంతో ఒక్క సంపాదన మార్గంలో తప్ప ఇంకొక మార్గంలో యే మాత్రము పనికి రాకుండా పోతాడు. అదికాదు.

Life is challenge meet it
Life is a game play it
Life is a dream realise it
Life is Love enjoy it.

ఈ విధమైన విశాల భావంతో మనం పోవాలి.

కనుక ఈనాడు మీరు చదివిన చదువును, రేపటి దినం జీవితంలో అనుభవించే అనుభవాలకు యే మాత్రం సంబంధం లేదు. మీరు ఇప్పుడు చదివారు. పెండ్లి చేసుకున్నారు. మీ భర్త ఇంటికి పోయినారు. అత్త మామలు చెప్పినట్లుగా మీరు వినవలసిందే. భర్త చెప్పినట్లుగా మీరు వంగవలసిందే. అంతకు మించి మీరు ఉద్యోగాలు చేయటానికి వీలుకాదు. అలాంటి సమయంలో ఈ చదివిన చదువు యేమైపోతుంది. ఏ కొంతమందికో ఉపయోగిస్తుంది. ఈ చదివిన చదువులో నిత్య జీవితానికి అవసరమైన చదువులేమిటో వాటిపై మీరు లక్ష్యం పెట్టాలి. సమాజములో యే విధంగా బ్రతకాలి? సమాజాన్ని యే విధముగా గౌరవించాలి? సమాజంలో పుట్టాను, పెరిగాను, సమాజంలో జీవిస్తున్నాను. సమాజమునకు నా నుండి కలిగిన ఉపయోగమేమిటి? నా నుండి సమాజమునకు ఉపయోగమా సమాజము నుండి నాకు ఉపయోగమా? ఈ విధమైన విచారణ చెయ్యాలి. అంతో ఇంతో సమాజానికి ఉపయోగకరమైన జీవితాన్ని గడపాలి. కారణమేమిటి? నీ కీర్తి, గౌరవము, అభివృద్ధి, సర్వమూ సమాజము నుండే పొందినావు. సమాజానికి కృతజ్ఞత చెప్పనక్కరలేదా? ఒక hand kerchief క్రింద పడిపోతే యెవరో దానిని అందిస్తే thanks అంటావు. ఈ సమాజం నీకు అన్ని విధాలా ఉపయోగం చేస్తున్నది. ఎన్ని విధాల నీ మానవత్వాన్ని అభివృద్ధి కావిస్తుంది? దీనికి యేమి thanks చెప్తున్నావు! ఏమ

53007871

చెప్పటంలేదు.

ఈ మానవత్వమును కొంతవరకు అర్థం చేసుకోటానికి ప్రయత్నించటంలేదు. నేను మానవుడను. పశువును కాదు. ఈ రెండింటిని గుర్తించటానికి ప్రయత్నించాలి. దానితో పాటు గ్రంథపరిచయం కూడా మనకు అవసరం. చదువుండాలి. దానితో బాటు నిత్యజీవితంలో మానవత్వం కూడా పెంచుకోవాలి. మానవుడు యెన్నో లక్షల సంవత్సరములనుండి పుట్టుతూ వస్తున్నాడు. కాని మానవత్వం యింకా యెక్కడా పుట్టలేదు. మానవుడు రూపంతో గోచరిస్తున్నాడేగాని, ఆచరణలో మానవత్వం కనుపించటంలేదు. ఆచరణ మానవత్వానికి అత్యవసరం. మానవత్వాన్ని మనం పెంచుకోవాలి. మానవుడుగా పుట్టి పశువుగా ప్రవర్తించటం మనకు మంచిదికాదు. పదిమందిని గౌరవించాలి. మాటాడే సమయంలో కూడా balance గా మాటాడాలి. ఎవరికి యే విధమైన కష్టం కలుగుతుందో నా మాటలవలన యేమైనా నష్టమా కష్టమా, నా ప్రవర్తనవల్ల కష్టమా, నష్టమా విచారించాలి. తల్లిదండ్రులను మొట్టమొదట సంతోషపెట్టాలి. నా ప్రవర్తన చేత నా తల్లిదండ్రులు ఆనందిస్తున్నారా లేక దుఃఖిస్తున్నారా అనే విషయాన్ని కూడా చక్కగా గుర్తించాలి. అంతేగాని narrow mind గా నా సంతోషం నాది. నా సుఖమే నాది. నా ఆనందమే నాది. ఇతరులు యెట్లాపోతే నాకేమి అనుకోకూడదు. పశువు ముందు వెనుకలు యోచిస్తుంది. పచ్చగడ్డి చూపితే యెంతో ఆశతో పరుగెత్తి వస్తుంది. లుంటుకర్రను చూపిస్తే పరుగెత్తిపోతుంది. అదేరీతిగా మంచిని చూపితే ప్రతి మానవుడు ఆకర్షిస్తాడు. చెడ్డను చూపితే వీనితో నాకేమి పని అని వెనుకకు పోతాడు. ఇది పశువుకు వుంది. నీకూ వుంది. నీలో వున్న విశిష్టత యేమిటి? నీ విన్ని డిగ్రీలు తీసుకొని, యింత చదివి, మానవత్వాన్ని పొంది ఆదర్శం యేమి చూపిస్తున్నావు? కనుక ఆదర్శాన్ని చూపే విద్యలు మనకీనాడు అత్యవసరమైనవి. సమాజసేవ చెయ్యాలి. చదువుకున్నవాళ్లము కదా ధరించిన వస్త్రములు యేమాత్రము మాయకూడదు, నలిగిపోకూడదు అని మనం అనుకోకూడదు. నడుము వంచి పని చెయ్యాలి. ఆ క్రియలోనే సరైన ఆదర్శం వుంది. మన నిత్యజీవితంలో క్రియలలో మనం ఆదర్శాన్ని నిరూపించాలి. క్రియలు లేకపోతే మాటలతో ప్రయోజనం లేదు.

చెప్పవచ్చు కోటి చెయ్యరు ఒక్కటి
చెప్పుట సులభంబు చేయుట కష్టంబు
ధాతకైన వానితాతకైన.

అన్నారు. చెప్పటం చాలా సులభం. కానీ చేసి చూపించాలి. అది సాయి సంస్థలలో వున్న ప్రధాన ఆదర్శం. మనము పెద్దలను గౌరవించాలి. తల్లిదండ్రులకు సేవలు చెయ్యాలి. తోటి మానవులతో సరిగా మెలగాలి. ఏదో అహంకారంగా, గర్వపోతుతనంగా జీవించటానికి ప్రయత్నించకూడదు. దేనిని బట్టి గర్వము? ప్రపంచములో దేనికంటె నీవు అధికుడుగా వున్నావు? దేనిలోనూ లేవే! నీవు ప్రపంచానికి లొంగివున్నావు కదా? జీవితంలో నీవు hero కావాలిగానీ zero కారాదు.

అదే నేను కోరేటు వంటిది.

Slave అంటే యేమిటి? నా mind, నా బుద్ధి, నా చిత్తము, నా యింద్రియము నా అంతఃకరణ అనుకున్నప్పుడు నీవు master. నీ mind, బుద్ధి, చిత్తము, అంతఃకరణాది slaves. నీపరికరములు. నిజమా కాదా? నా మనసు అని నీ స్వాధీనంలో వున్నట్లు నీవు భావిస్తున్నావు. నీ మనస్సు కు స్వాధీనమైపోతున్నావు. అప్పుడు మనసు master నీవు slave. అది నాకిష్టం లేదు. నీ మనసు నీ స్వాధీనంలో వుంచుకోవాలి. అప్పుడు నీవు master అయిపోతావు. master కాకుండా నా మనస్సు, నా మనస్సు అని విఱ్ఱవీగి ప్రయోజనము లేదు. మనస్సుకు నీవు స్వాధీనమైనావు. యింద్రియములకు స్వాధీనమైపోయినావు. బుద్ధికి వశమైపోయినావు. ఇక నీవు master యెట్లా అవుతావు. కావు. నీవు master కావాలి. అదే నిజమైన మానవత్వం. మానవత్వం నుండి దైవత్వానికి పోవటానికి అదే సరైన సూత్రము.

స్త్రీలు అత్యంత మెలకువతో మెలగాలి. కారణమేమనగా జగత్తంతటికి స్త్రీలే మూలకారణము. ప్రతిదానియందు స్త్రీ పురుష జంట పదములు వస్తుంటాయి. లక్ష్మీనారాయణ, పార్వతీపరమేశ్వర, సీతారామ, రాధాకృష్ణ అని అంతా స్త్రీ పేరు మొదట వస్తూవుంటుంది. దేనివల్ల? స్త్రీ అంటే యేమిటి? ప్రకృతి అని దీని అర్థం. ప్రకృతి-పరమాత్మ. ఇదే జడచైతన్యములయొక్క స్వరూపాలు. లక్ష్మీనారాయణ అంటే లక్ష్మీనారాయణుని గారు అని భావించరాదు. లక్ష్మీ ప్రకృతి. నారాయణ శక్తి. మొట్టమొదట ప్రకృతిని ఆశ్రయిస్తున్నాము. పరమాత్మని పొందుతున్నాము. చూశారా? ఈ విధమైన అంతరార్థాన్ని మనము చక్కగా గుర్తించాలి. ప్రకృతి పరమాత్మ సమ్మిళిత స్వరూపమే యీ జగత్తు. సర్వము ఒక్కటే. ప్రపంచము-matter. భగవంతుడు నిత్యసత్యమైన being. Matter + being = GOD. కనుక ప్రతి matter యందు కూడ దివ్యశక్తి అనే energy వుంటుండాది. దివ్యశక్తి లేకుండా matter లేదు. Matter లేకుండా దివ్యశక్తి లేదు. స్త్రీ అనగా ప్రకృతి కనుక యీ ప్రకృతి ఆదర్శవంతముగా వుంటుండాలి. ప్రకృతియందే పంచభూతములు వుంటున్నాయి. పంచకోశములుంటున్నాయి. అన్నింటికి ప్రకృతే ఆధారము. కనుక ప్రకృతిని మనం ఆశ్రయించి పరమాత్మను విస్మరిస్తే ప్రయోజనం లేదు. ప్రకృతి ద్వారా మనం పరమాత్మను పొందాలి. అదే through body. అందువల్లనే దీనిని అక్షరము అన్నారు. అక్షరమంటే మీరేదో ఒక అక్షరమని అనుకుంటారు. కాదు కాదు. ఇది క్షరాక్షరముల చేరికనే. జడ-చైతన్యముల చేరికనే. క్షర అనగా ఒకటి. అక్షర-అనగా ఒకటి. అక్షరమనగా శాశ్వతము. క్షరమనగా అశాశ్వతమని అనుకుంటున్నారు. కాని అక్షరములోనే శాశ్వతము, అశాశ్వతము వుంటున్నాయి. అ-క్షర. అ-అనగా ఆత్మ. క్షర-అనగా శరీరము. నశించిపోయే శరీరమై క్షరము, నశించని ఆత్మ అనే అకారము రెండూ చేరినదే అక్షరము. ఆత్మ + నశించిపోయే శరీరము రెండింటి చేరికనే అక్షరము. కనుక మానవుడు అక్షరస్వరూపుడు అన్నారు.

530078713

భగవద్గీత యందు అక్షర తత్వము అంతరార్థములతో ప్రబోధింపబడుతూ వచ్చింది. మనం అంతరార్థాలు చూడటంలేదు. పదార్థాలు పరిశీలించటంలేదు. యదార్థాన్ని గుర్తించటానికి ప్రయత్నించటంలేదు. క్షరము, అక్షర తత్వంలో అక్షర జ్ఞానము, పద జ్ఞానము, వాచ జ్ఞానము అన్ని జ్ఞానములు మనలో వుంటుండాలి. ఈ అన్ని జ్ఞానాలు మనలో వుండినప్పుడే మానవత్వం అర్థవంతమౌతుంది. అట్లు లేకుండా పోతే మానవత్వం వ్యర్థమైపోతుంది. బంగారూ! కనుక మానవత్వంలోని విశిష్టతను మనం గుర్తించాలి. వినయంగా విధేయతను మనం పెంచుకోవాలి.

విద్యయొసగు వినయము
వినయంబువలన కలుగు పాత్రత
పాత్రతవలన ధనము ధనమువలన ధర్మంబు
ధర్మంబువలన ఇహిక ఆముష్మికముల నొందు నరుడు.

వినయమే మనకు ప్రధానమైనది. వినయము లేకుండా గర్వపోతుగా మనం జీవించినామంటే గర్వపోతుకు సోమరితనం వుంటుంది. ఈ సోమరత్వానికి యెక్కడ కూడ స్థానం వుండదు. తినటానికి కూడ అధికారం లేదు. అలాంటి శాసనం వుంది. మనం పని చెయ్యాలి. కండలు కరిగితేనే పండ్లంతా కదులుతాయి. ఈవిధమైన భావంతో మనం జీవించాలి. సరైన క్రమశిక్షణతో మనం జీవించాలి. సమాజసేవలో పాల్గొనాలి. ఇంటిలో మనం తిని కూర్చోటం కాదు. First class లో ప్యాసవ్వటం కాదు. మీ క్లాసులో subject లో యే marks లేకపోయినా స్వామికి సంతోషమే కాని, జీవితంలో రిమార్కులు మాత్రం తేకూడదు. అది లేనటువంటి జీవితాన్ని మనం పోషించుకోవాలి.

విశ్వాసమే మన శ్వాస మని భావించుకోవాలి. ప్రతిదానికి విశ్వాసం వుండాలి. కొంతమంది అంటుంటారు. ఏమిటివి మూఢ నమ్మకాలు? అన్నింటిని విశ్వసించుకుంటూ పోతుంటే ఇంతకంటె పిచ్చితనం మరొకటి లేదు అనుకుంటారు. విశ్వాసం లేకుండా యెవడు జీవిస్తున్నాడు లోకంలో. మార్కెట్టుకు పోయి కూరగాయలు తీసుకొని యింటికి వస్తానని విశ్వాసము లేకపోతే వాడు మార్కెట్టుకే పోడు. ఆఫీసుకు పోయి తిరిగి సాయంకాలము యింటికి వస్తానో లేదో మధ్యలో యెక్కడో చచ్చిపోతాననుకుంటే వాడు ఆఫీసుకే పోలేడు. ప్రతి ఒక్కటి. తెల్లవారి లేచి రాత్రి పరుండేంతవరకు మనం విశ్వాసంతోనే పని చేస్తున్నాము. కానీ దైవ విశ్వాసమే మనకు లేదు. ఒక సిద్ధాంతి వ్రాసిన పంచాంగాన్ని పట్టుకొని మనం జీవితాన్ని గడుపుతున్నాము. ఈనాడు అమావాస్య అంటె మనం తర్పణాలు విడుస్తున్నాము. ఈనాడు యేకాదశి అంటె వ్రతాలు చేస్తున్నాము. ఈ ఏకాదశి కాని అమావాస్య కాని యేమైనా బోర్డు కట్టుకొని వచ్చాయా? సిద్ధాంతి వ్రాసిన పంచాంగాన్ని విశ్వసిస్తున్నాము. కాని తత్వమసి, ప్రజ్ఞానం బ్రహ్మ, అయమాత్మా బ్రహ్మ, అహం బ్రహ్మాస్మి అని వేదం యెన్నో విధాల ఘంటాపథంగా చెప్తుంటే దానిని విశ్వసించటం లేదే? ఆ బలహీనత మనకుంది. అనిత్యము, అశాశ్వతమైన దానిని సులభంగా విశ్వసిస్తున్నావు. నిత్య సత్యమైన దాన్ని విశ్వసించటంలేదు.

530078714

ఆబలహీనతను మనం దూరం చేసుకోవాలి. ఈనాడు మనం చేసే సర్వసాధనలు ఆత్మను తెలుసుకోటం కోసం కాదు. ఆత్మ సర్వత్రా వుంటుంది. నీవే ఆత్మస్వరూపుడు. అనాత్మను తొలగించుకోటం కోసమే నీవు సాధన చేస్తున్నావు. ఈ సత్యాన్ని గుర్తించాలి.

టవల్ వుంది. చాకలి వానికి వేశావు. దానిలో మలినం చేరిపోయింది. కాబట్టి ఆ మలినం తీసివేయటానికి వేశావు. వాడు తెల్లగా చేసుకొచ్చాడు. చాకలి తెల్లగా చేసుకొచ్చాడనుకున్నావు. చాకలి యిందులో మాలిన్యం తీసివేసి తెచ్చాడు అంతే. తెలుపు దాని స్వభావమే. అదేరీతిగా నీ చిత్తము నిత్యమై, సత్యమై, శుద్ధమై వుంటుండాలి. సాధన అనే చాకలి దాని మాలిన్యాన్ని తీసేస్తున్నాడు. సాధనలంతా చిత్తస్య శుద్ధయే కర్మః మనం చేసే సమస్త కర్మలు చిత్తశుద్ధి కోసం చేస్తున్నాము. అంతేకాని జ్ఞానసిద్ధికోసం కాదు. చిత్తశుద్ధి కలిగిన తరువాత జ్ఞానసిద్ధి లభిస్తుంది. కనుక మనలో చేరిన మాలిన్యాన్ని మనం మొట్టమొదట తుడుచుకోటానికి ప్రయత్నం చేయాలి. మనలో చేరిన రాగద్వేషాలు దూరం చేసుకోవాలి. అవి వుండినంతవరకు మనం రావణాసురుల వలె వుంటుంటాము. అన్ని సౌకర్యాలు, సదుపాయాలు పేరుప్రతిష్ఠలు వుంటున్నాయి. అన్ని బలములు వుంటున్నాయి కాని ఆత్మబలము లేదు. ఎన్ని బలములుండి యేమి ప్రయోజనము? ఆత్మబలం లేకపోతే వాడు దుర్బలుడే అవుతాడు. ఆత్మవిశ్వాసం కావాలి. అదే self confidence. self confidence తరువాత self-satisfaction. తరువాత self sacrifice. self sacrifice చేసినప్పుడే self realisation. మనం sacrifice యేం చేస్తున్నాము? ఏమీ లేదు. సమాజానికి సేవ చేయాలి. మన శరీరం వచ్చింది ఎందుకోసం? కర్మ చేయటానికే శరీరం వచ్చింది. కనుకనే శరీరమాద్యం ఖలు ధర్మసాధనం. ఈ శరీరంతో ధర్మాన్ని ఆచరించాలి. నీ conscience ను తృప్తిపరచుకోటం నీ ధర్మం. అట్లు కాకుండా ఏదో శారీరక తృప్తి అనుభవించుకోవాలంటే అది పశుధర్మం. పశువుకైనా హద్దులుంటున్నాయి. ఈనాడు మానవునికి అట్లాంటి హద్దులు లేవు. మానవుడై పుట్టి మానవత్వాన్ని గుర్తించుకోలేకుండా, మానవత్వానికి అర్థం తెలుసుకోకుండా మానవుడుగా జీవిస్తున్నాము. అది సార్థకత కాదు. మా-నవ. నవ అంటే క్రొత్త. మా అంటే కాదు. నేను క్రొత్త వాడు కాదు అని అర్థం. ఎన్నో జన్మలనుండి మనం వస్తున్నాము. మనం పాతవాళ్ళమే. రోతవాళ్ళమే. ఈ సత్యాన్ని గుర్తించి తిరిగి మన జీవితం పాతదు రాకుండా, రోతకు రాకుండా నూతనంగా జీవించటానికి ప్రయత్నించాలి.

విద్యార్థినులారా! మీరెంతో అదృష్టవంతులు. మొట్టమొదట మీరు యీ కళాశాలలో చేరినందుకు వినయ విధేయతలు నేర్చుకొని సమాజానికి ఆదర్శ జీవితాన్ని అందించి, తల్లిదండ్రులను సంతోషపరచి అన్నివిధములుగా ఆదర్శముగా జీవించాలని నేను ఆశిస్తున్నాను. మన విద్యాసంస్థలలో విద్య ఒక నిమిత్త మాత్రమే. నిమిత్త మాత్రంగా విద్యను పెట్టుకొని మేము విద్యాలయములు ప్రారంభించామే కాని వ్యాపారసంబంధరంగంగా మేము ప్రారంభించలేదు. దేశములో యీనాటి యువకులంతా భవిష్యత్తులో భారత పౌరులౌతారు. కనుక మీరు మార్గదర్శకత్వం

530078715

అందించాలి. ఏ పదిమందికైనా యిందులో లభిస్తే యెంతో అదృష్టమే. కనుక సాధ్యమైనంతవరకు అందరూ ఆదర్శవంతమైన జీవితాన్ని అందించాలని నేను ఎక్కువగా ఆశిస్తున్నాను. మీరు కూడా దానికి తగిన విధముగా ప్రయత్నము చేసి ఆశయాన్ని తొళ్ళాలని గట్టిగా దృఢసంకల్పం చేసుకోవాలని ఆశిస్తున్నాను. ఆశీర్వదిస్తున్నాను.

ముఖ్యముగా మన కళాశాలలో అన్ని విధములైన కళలు అభివృద్ధి అవుతున్నాయి. జీవితకళ కూడా దీనిలో ప్రధానమైనది. లౌకిక కళలు వస్తుంటాయి, పోతుంటాయి. passing clouds. భవిష్యత్తులో సమాజంలో పోయి ఆదర్శంగా నిరూపించే కళలు మనము నేర్చుకోవాలి. ఆ కళలే సత్యము, ధర్మము, శాంతి, ప్రేమ, అహింస. అవే మన పంచప్రాణాలు. మనం violence లో పోకూడదు. చాలా ప్రశాంతమైన జీవితాన్ని గడపాలి. ఎక్కడ చూచినా విద్యార్థుల అల్లకల్లోలాలు విపరీతమై పోతున్నాయి. అది మంచిది కాదు. మనం శాంతంగా వుండి మన కోరికలు యెవరితో తీరుతాయో వారి దగ్గరకు పోయి కోరికలు తీర్చుకోవాలి గాని, చదువుకున్న వారంతా మూర్ఖులవలె బజారులో పోయి కేకలు వేసుకుంటూ strike చేయటం చదువుకు తగిన లక్షణాలు కావు. మన చదువుకే కాకుండా, సంస్థకే కాకుండా, మానవత్వానికే కళంకము తెచ్చిన వాళ్ళమౌతాము. మానవుడీ రీతిగా ప్రవర్తించకూడదు. ఎలాంటి చదువు లేకపోయినప్పటికీ, మానవుడుగా పుట్టినవాడు యీ ప్రవర్తనలో ప్రవేశించకూడదు. శాంతమైన జీవితాన్ని, ప్రేమ జీవితాన్ని, ధర్మ జీవితాన్ని మనం గడపాలి. సత్య జీవితంగా జీవించాలి. ఇదే నిజమైన జీవితము.

విద్యార్థినులారా! యీనాడు B. Ed college ప్రారంభోత్సవం చేశాము. వచ్చే సంవత్సరం నుండి ట్రైనింగు కాలేజీ కూడా అవుతుంది. ఈ ట్రైనింగు ఎంతవరకు? మనం యితరులకు బోధించేది ఆచరించి బోధించాలి. మీకు అనేక పర్యాయములు చెప్పాను. Physics teacher laboratory లో తీసుకుపోయి మీకు explain చేయవచ్చు. Chemistry teacher రసాయనశాలలో తీసుకుపోయి explain చేయవచ్చు. English teacher book చదివి grammer చెప్పి చక్కగా explain చేయవచ్చు. అన్నీ explain చేస్తారు. కానీ physical instructor మాత్రము one, two, three అని తాను చేసి చూపిస్తాడు. అదే విధముగనే మన college విద్యార్థినులంతా ప్రతి విషయము చేసి చూపించాలి. అది ముఖ్యమైనది. మీరు మాత్రం పదిమందికి బోధించి మీరు చేయకపోతే యీనాటి జగత్తు సహస్ర నేత్రాలతో చూస్తూవుంటుంది. సాయిబాబా సంస్థ అంటే వీళ్ళు యెట్లా వున్నారు అని. బయట యెట్లా వుంటారు అని యెంతో చూస్తూవుంటారు. ఒకరి కోసం కాదు. మనం యీ show చేయనక్కరలేదు. ఆడంబరములకు పోనక్కరలేదు. attractions కు పోనక్కరలేదు. మన తృప్తి మనకు కావాలి. నేను సరిగా వుంటున్నానని నీ conscience ని సంతృప్తి చేయాలి. ఆ విధంగా మనం నడుచుకోవాలి. అప్పుడు యెవ్వరికీ దేనికీ మనం భయపడనక్కరలేదు. తప్పు వున్నప్పుడే భయం వస్తుంది. తప్పు లేనప్పుడు భయం

530078716

వుండటానికి వీలులేదు. సమాజంలో వుపయోగపెట్టుకొనే జీవితంగా general knowledge commonsence ఈరెండిటిని develop చేసుకోవాలి. చదువుతోబాటు. అంతేకానియిదో book knowledge మాత్రంపెంచుకుంటే ప్రయోజనంలేదు. జీవనోపాధి కూడా అవసరము. Training college లో మీరు pass చేసి అనేకమందిపిల్లలను పుత్రుల్లనుగా భావించి వారుఆదర్శవంతమైన విద్యార్థినులుగా తయారు చేయటానికి మీరు సిద్ధంగా వుండాలని నేను ఆశిస్తూ ఆశీర్వదిస్తూ నాప్రసంగాన్ని విరమిస్తున్నాను.